


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 12 నవంబర్ 2025


## హైవే పేరిట యధేచ్ఛగా

# మట్టి దందా..!

- ప్రకృతి సంపదను కొల్లగొడుతున వైనం
- వాల్టా చట్టానికి తూట్లు  పొడుస్తూ తవ్వకాలు
- వందలాది వాహనాలతో రాత్రిపగలు తరలింపు
- చేష్టలుడిగీ చూస్తున్న  మైనింగ్ శాఖలు?

2లో





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
సాక్షాత్తు జిల్లా కలెక్టర్ మాటలు  బుట్ట దాఖలవుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి . అక్రమాలపై ఉక్కు పాదం మోపాలని మీటింగు పెట్టి అధికారులను హెచ్చరించినప్పటికీ పెడచెవిన పెడుతుండడం నిర్లక్ష్య ధోరణికి నిలువుటద్దంలా కనిపిస్తుంది. ఈ వైఖరికి ఖమ్మం రూరల్ మండలంలో హైవే

## పత్తి కొనుగోలు ప్రక్రియ

# వేగవంతం చేయాలి ....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-చలి తీవ్రతతో తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి

-కపాస్ కిసాన్ యాప్ లో దగ్గరలోని జిన్నింగ్ మిల్లుకు స్లాట్ నమోదు చేసుకోవాలి

-కౌలు రైతులు సిసిఐ కేంద్రాల్లో పత్తి విక్రయానికి రైతు వేదికలలో నమోదు చేసుకోవాలి

-ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2లో



# పేదలకు ఆరోగ్య భరోసా!

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ : 83 మందికి రూ. 29 లక్షల సహాయం

5లో



## ప్రాంగణ నియామకాలలో ఎంపికైన

# 70 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన టెలీపర్ఫార్మెన్స్ ప్రాంగణ నియామకాలలో తమ కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

2లో







## అదనపు కలెక్టర్ మర్యాదపురం కలిసిన విద్యాశాఖ అధికారిని

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
జిల్లా విద్యాశాఖ అధికారి గా నియామకం అయిన చైతన్య జైని, బాధ్యతల స్వీకరణ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ని కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.



# హైవే పేరిట యధేచ్ఛగా మట్టి దందా..!



(మొదటి పేజీ తరువాయి)

పేరిట గత కొంతకాలంగా జరుగుతున్న మట్టి దందానే ఉదాహరణగా నిలిచింది. ఈ తీరుపై మైనింగ్ అధికారులు చేష్టలుడిగి చూస్తుండటం ఆ శాఖల పనితీరును ప్రశ్నిస్తున్నాయి. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రకృతి సంపదను యదేచ్ఛగా తవ్వకెళ్ళిపోతున్నారు. ఈ అక్రమ త్రవ్వకాలలో అధికార పార్టీ రాజకీయ నాయకులు కనుసన్నల్లోనే జరుగుతుందంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి.

**హైవే పేరిట మట్టి దందా..!**

సాగుతున్న మట్టిదందాతో పాటు మైనింగ్ మాఫియా కూడా యథేచ్ఛగా తోలకాలు జరుపుతుంది. అక్రమ మట్టితోలకాలతో పచ్చని చెట్లు నేలకొరుగుతుండగా... పంట పొలాలు పాడైపోతున్నాయి. అటవీ, పర్యవరణ అనుమతులకు తిలోదకాలు. అక్రమ మట్టి తోలకాలకు అనధికారిక పత్రం హైవే పేరిట సాగుతున్న మట్టి దందాలు. ఎవరు అడ్డుకోకుండా సంబంధిత నిర్వాకులు అడ్డుగోల వ్యవహారానికి తెర లేపారు. ఖమ్మం రూరల్ తాసిల్దార్ పర్మిషన్ ఇవ్వడానికి ఎన్ ఓ సి పై మట్టి గుట్టలను పరిశీలన చేయాలని మైనింగ్ కు రాసిన లెటర్ ను తమకు వచ్చిన పర్మిషన్ అని గమనార్థం నిబంధనలకు ప్రకారం ఎక్కడ నుంచి మట్టితోలాలో అనుకున్నారు ఆ ప్రాంత తాసిల్దార్ నుంచే ఎన్ ఓ సి ని పొందాల్సి ఉంటుంది. ఎన్ ఓ సీ ఆధారంగా మైనింగ్ వద్ద మట్టిని తోడుకునేందుకు పర్మిషన్ను దరఖాస్తు చేసుకోవాలి దీని ప్రకారం మైనింగ్ అధికారులు పరిశీలన చేసి ప్రభుత్వ రాయల్టీనే కట్టించుకొని ఇన్ని క్యూబిక్ మీటర్లు మట్టిని తరలించుకోవచ్చు అని పర్మిషన్ ని జారీ చేస్తారు. ఆ పర్మిషన్ ద్వారా ఎంత మట్టిని అయితే బయటకు తరలిస్తున్నారు దానికి సంబంధించిన ప్రతి లారీకి కలిగి ఉండాలి కానీ ఇవేమీ లేకుండా అక్రమ మట్టి దందా స్వేచ్ఛగా జరిగిపోతుంది. అధికారులు మాత్రం తమకుతెలీదంటటూ మాటదాటవేసే ఈ దుస్థితిపై రైతులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టిం చుకోవడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల,కాచిరాజుగూడెం, పొన్నెకల్లు గ్రామంలో గ్రామస్థుల ఇష్ట ఇష్టాలను పరిగణలోకి తీసుకో కుండా ఇస్తాను సారంగా తోలకాలు జరుగుతున్నాయి. ప్రొక్లయన్ ద్వారా భారీ వాహ నాలతో స్థిరాస్తి వ్యాపాదాలకు మట్టిని రాత్రి పగలు తరలిస్తున్నారు.

ఈ నేపథ్యంలో గుట్టపైన పెద్ద పెద్ద చెట్లు నేలకొరు గుతుండగా చుట్టు పక్కల ఉన్న పంటపొలాలు పాడైపోతు న్నాయి. ప్రశ్నించేవారు లేకపోవడంతో మట్టిని వెలికి తీసి భారీ వాహనాల ద్వారా పగలురాత్రి తరలిస్తున్నాడు. ఎటువంటి అనుమతలకు లేకుండా తోలకాలు జరుగుతున్న ప్పటికీ అధికార యంత్రాంగం కళ్లుండి చూడలేకపోతున్నారు. ఫిర్యాదులు అందినప్పటికీ పెడ చెవిన పెడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే అదునుగా భావించి సందట్లో సడేమియాగా మంచి తరుణం మళ్ళీ రాదంటూ మట్టి మాఫియా రెచ్చిపోతుంది. మట్టిని అక్ర మంగా తవ్వేసుకుని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటు న్నారు. అధికారులతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలతో గుట్టలు మంచు వలే కరిగి ఖాళీ అయిపోతున్నాయి. నిబంధలనకు విరుద్ధంగా మట్టిని తవ్వేస్తున్న తీరును బట్టి చూస్తే పరిస్థితి అద్దం పడు తుంది. అధికారుల పట్టింపులేక పోవడంతో రైతులు, గ్రాను స్థులు రహదారులు పంటపొలాలు ధ్వంసం అవుతున్నాయని హైవే తొలకాలు పై అధికారుల దృష్టికి తీసుకుపోయిన వారికి నిరాశమిగులుతుంది. మట్టి తోలకాలకు ఉపయోగి స్తున్న పెద్ద పెద్ద వాహనాలతో గ్రామాలల్లో భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**అనుమతి ఎంత? తవ్వింది ఎంత?**

మట్టి తోలకాలకు అధికారులు తాత్కాలిక పరిమితుల జారీ చేసినప్పుడు భౌతికంగా పరిశీలించి తనిఖీలు నిర్వహిం చాలి. జారీ చేసిన నిబంధనల ప్రకారమే తవ్వకాలు జరుపు తున్నారా?లేక పరిమితికి మించి తద్వారా? అన్నది చూడాలి. ఒకవేళ తవ్వితే ఎంత అధికంగా తీశారనేది తెలు సుకోవడానికి తరచు తనిఖీలు చేపట్టాలి. కానీ అధికారులు నిబంధనలకు పాతరవేస్తుండటంతో ఇష్టానుసారంగా తోల కాలు జరుగుతున్నాయి. 2006 చట్టం ప్రకారం అటవీ, పర్యావరణశాఖల అనుమతలు ఇవ్వాలి కానీ అధికారులు నిబంధనలు అమలు పరచడం లేదు. వాల్టా చట్టానికి



తూట్లు పొడుస్తున్న పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. చెట్లను నరకకూడాదని వాల్టా చట్టంలో ఉన్నప్పటికీ విశ్మ రించారు. ప్రభుత్వం హరితహారం పేరిట మొక్కలు నాటు తుంటే ఇక్కడ నరుకుతున్నారు. అంతేకాకుండా మైనింగ్ అధికారులు జారీ చేసిన తాత్కాలిక పర్మిట్ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తోలకాలు జరుగుతున్నాయి. నిబంధనలను అతిక్రమణకు పాల్పడితే లీజును ఉపసంహరించుకోవచ్చని పేర్కొన్నారు. కానీ అక్కడ మాత్రం నిబంధనలకు విరుద్ధంగా మట్టితోల కాల వ్యవహారం కొనసాగుతుంది. వీటిని పర్యవేక్షించా ల్సిన అధికారులు మిన్నకుంటున్న తీరు విశ్మయానికి గురి చేస్తుంది.ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆర్ఎం పులా, కాచిరాజుగూడెం, పోనేకల్ ప్రజలు...

**సన్నదమవుతున్నారు. అనుమతులు చూపించడం లేదు: గ్రామ కార్యదర్శులు.**

పంచాయతీకి అందిన ఫిర్యాదుల మేరకు ఆ ప్రాంతాన్ని పరిశీలించాను. మట్టితరలింపునకు అనుమతులు ఉన్నా యని చెబుతున్నారే తప్ప వాటిని చూపించడం లేదు. కేవలం వాట్సప్ లీజు ఉందని ఓ పత్రాన్ని మాత్రం చూపిస్తున్నారు. అనుమతులు పొందిన పూర్తి స్థాయి పత్రాలు కావాలంటే సంబంధిత సార్ లేరంటూ సమా ధానం ఇస్తున్నారు. రైతులు, గ్రామస్థులు పంచాయతీకి ఫిర్యాదులు చేస్తుండగా లిఖితపూర్వకంగా ఇవ్వాలని వారికి సూచించాను. దీనిని రెవెన్యూ, మైనింగ్, మండల పరిషత్ కారుల దృష్టికి తీసుకువెళ్తాను.

**ఇట్టి విషయంపై వివరణ**

ఈ విషయం మీద సూర్య విలేకర్ మైనింగ్ ఏ డి ని సంప్రదించగా అందుబాటులోకి రావట్లేదు . ఈ విషయంపై కింద స్థాయి అధికారులతో మాట్లాడగ ఏ డి డ్యూటీలో ఉన్నారని ఏమైనా సార్ నే సంప్రదించాలని సమాధానం ఇచ్చారు. సదర అధికారికి ఫోన్ కాల్ చేసినప్పటికీ స్పందించ పోవడం శోచనీయం.

## పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి .... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు పత్తి అమ్ముకునేలా చర్యలు తీసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలుకు అధికార యంత్రాంగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించి, పలు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్స్, పొన్నేకల్లులోని సీసీఐ కేంద్రాన్ని సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియ, ట్యాబ్ ఎంట్రీ, గేట్ ఎంట్రీ పాస్, పంట నమోదు లను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన పత్తి పంటను తేమ యంత్రంతో పరిశీలిస్తున్న తేమశాతం ను గమనించారు. రైతులతో మాట్లాడుతూ, వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చలిమంచు దృష్టా తేమశాతంలో కొంతమేర వెసులుబాటు ఇవ్వాలని, ఆకాల వర్షాల వలన కొంత పత్తి పంట దెబ్బతిన్నందున గిట్టుబాటు ధర కల్పించాలని, సెంటర్ లో కొనుగోలు సాయంత్రం సమయం పెంచాలని, తెచ్చుకున్న పంటను ఆదేరోజు కొనుగోలు చేయాలని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ అధికారులను కొనుగోలులో రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించి, ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పత్తి పంట తీసుకు వచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని, అలాగే రైతులు తేమశాతం 12 ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. జిన్నింగ్ మిల్స్ కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసువచ్చిన పత్తిని అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకుండా ఆదే రోజు కొనుగోలు అయ్యేలా చూడాలన్నారు. నవంబర్ నెలలో





అధికంగా పత్తి పంట కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా హెల్ప్ సెల్స్ డెస్క్ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంటను ఆర బెట్టుకుని 12శాతం నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసుకొని పత్తి పంట విక్రయం జరిగేలా రైతులు చూసుకోవాలన్నారు. మారిన వాతావరణం, తీవ్రమైన చలి పరిస్థితులు దృష్ట్యా తేమ శాతం విషయంలో 12 శాతం పైగా ఉన్న పత్తిని కూడా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని అన్నారు. పత్తి రైతులతో పాటు కౌలు రైతులు కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని, రైతులతో పాటు కౌలు రైతులు యాప్ లో నమోదు చేసుకుంటే పత్తి అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు వీరాంజనేయులు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియామకాలలో ఎంపికైన 70 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**మొదటిపేజీ తరువాయి**

తెలియజేశారు. డిజిటల్ బిజినెస్ సర్వీసెస్, ఓమ్ని ఛానల్ కస్టమర్ ఎక్స్ పీరియన్స్ సొల్యూషన్స్ అందిస్తు భారతదేశంలో 90,000 ఉద్యోగులు కలిగిన అతిపెద్ద సంస్థలో తమ విద్యార్థులు స్థానం సాధించడం హర్షణీయం అని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 2001వ సంవత్సరంలో స్థాపించబడి దాదాపు 25 సంవత్సరాలుగా బహుళజాతి సంస్థల వినియోగదారులకు సేవలు అందిస్తున్న టెలిపర్ఫార్మెన్స్ ఉద్యోగాలకు గాను మొదటి విడతగా నిర్వహించిన గ్రూప్ డిస్కషన్స్ లో 70 మంది విద్యార్థులు ప్రతిభను కనబరిచారని, రానున్న వారం రోజులలో ఆపరేషన్స్ రౌండ్ నిర్వహించి తుది ఫలితాలను వెల్లడిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు కస్టమర్ సర్వీస్ అసోసియేట్, కంటెంట్ మోడరేటర్ / అనలిస్ట్ హెూదాలో ఉద్యోగాలు నిర్వహిస్తారని తెలిపారు.అమేజాన్, ఫేస్ బుక్, గూగుల్, యూట్యూబ్ వంటి అంతర్జాతీయ సోషల్ మీడియా సంస్థలుక్లైయింట్ గా కలిగిన టెలిపర్ఫార్మెన్స్ సంస్థ తమ కళాశాలను ఎంపిక చేసి నియామకాలను చేపట్టడం తమకు గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు 1.92 లక్షల నుండి 2.4 లక్షల వార్షిక ఆదాయంతో పాటు ఇతర సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాలకు సహకరించిన టాస్క్ జిల్లా మేనేజర్ పి. దినేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన టెలీపర్ఫార్మన్స్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూటర్ సయాన్ చక్రవర్తి తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా౹ఎ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సమాజ అభివృద్ధి

### -మైనారిటీ గురుకులంలో అబ్దుల్ కలాం అజాద్ జయంతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 11)మహిళల పట్ల వివక్షత లేకుండా సమానత్వం తోనే సమాజ పురోగతి సాధిస్తుందని సింగరేణి తహసీల్దార్ అనంతుల రమేష్,ఎస్సై సాయిన్ని నవితలు అన్నారు. మంగళవారం కారేపల్లి ఎస్ఆర్ఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకులంలో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సైలు మాట్లాడుతూ మగ పిల్లలతో సమానంగా చదివించాలని,అప్పుడే ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో దూసుకెళ్తారన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ప్రాధాన్యం వహిస్తుందన్నారు. పిల్లలకు సమాజంలో జరుగుతున్న మంచి చెడు పై అవగాహన కల్పిస్తూ వుండాలని సూచించారు. మహిళలు ఆపద సమయాల్లో అధైర్యపడకుండా, వెంటనే డయల్ 100 కు సమాచారం అంధించాలని, స్ధానిక పోలీస్టేషన్ ఎస్ఐ, సీఐ ఫోన్ నంబర్ లు తమ ఫోన్లో సేవ్



చేసుకొవాలని సూచించారు. అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్ధినిలకు మేమేంటోలు ప్రదానం చేసి అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన కళారూపాలు అకట్టుకున్నాయి ,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దారా సావిత్రి,విశ్రాంత ఉపాధ్యాయుడు ఎండి. బాబు,కారేపల్లి మైనారిటీ నాయకులు ఎండీ.యూకూబ్ అలీ, షేక్ షఫీ, తాజుద్దీన్,ఎస్కె.యాకూబ్ పాషా, ఉపాధ్యాయులు,భవాని, రాణి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### - ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఈనెల 28, 29 , 30వ తేదీల్లో సూర్యపేట పట్టణంలో జరగనున్న కల్లుగీత కార్మిక సంఘం నాలుగో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ గౌడన్నలకుపిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లపాడు గ్రామంలో గల సంఘం కార్యాలయంలో ముఖ్యమైన సంఘం సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం గౌడ్ అన్నలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4000, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రమాదాలకు గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేశా 12 కోట్ల 60 లక్షలు వెంటనే విడుదల చేయాలన్నారు. చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమితో పాటు పల్లె గీత కార్మికులందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ఏరియాలలో రద్దయిన సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలన్నారు. గీత కార్మికులందరూ



ఐక్యమైన పోరాటం చేసి మన సమస్యలను సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి సొసైటీ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు, సభ్యులు బోనపల్లి సంఘయ్య, కొండం కృష్ణ, మీది వెంకటేశ్వర్లు, పరికపెల్లి సుదర్శన్ ,మడి కంటి శంకర్, తాళ్లపల్లి సత్యనారాయణ, బోనెపల్లి వెంకటనారాయణ, బోనెపల్లి సత్యం, కొండం మధు, అండం శేఖర్, మొక్క భాస్కర్, తొండల నాగయ్య, మొక్క కృష్ణ పాల్గొన్నారు.

# సర్వేను సక్రమంగా నిర్వహించాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలోని పార్థసారధిపురం, గౌరారం గ్రామాలలో గౌరారం రెవిన్యూలోని సీతారామ ప్రాజెక్టు కాలువ సర్వే జరిపిన భూములను రైతులతో కలిసి రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కాలువలు యొక్క కాలువల సర్వే సక్రమంగా జరగలేదని 37 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సేలం సాగర్ నుండి వచ్చే కాలువ నిరుపయోగంగా ఉందని దానిని ప్రభుత్వ ఉపయోగించు కుంటే రైతులకు సంబంధించిన భూములు కోల్పోకుండా రైతుల బోర్లు మోటార్లు కూడా పోకుండా రెండు చోట్ల రోడ్లకు భారీ వంతెన కట్టే పని లేకుండా రెండు కిలోమీటర్ల కాలువను ఉపయోగించు కోవచ్చని అభిప్రాయపడ్డారు. అలాగే రైతులకు ఇచ్చే కాంపిజినేషన్ కాలవ నిర్మాణం గానీ బ్రిడ్జిల నిర్మాణాల ప్రభుత్వానికి వ్యయం కలిసి ఉందని పేర్కొన్నారు. రైతులకు, ప్రభుత్వానికి మేలు జరిగే విధంగా సర్వేలు చేయాలని పెనుబల్లి మండల రైతు సంఘం, సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై పెనుబల్లి తహసిల్దార్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంగం మండల అధ్యక్షులు చిట్టిమొదుల కృష్ణయ్య, సీపీయం నాయకులు చలమాల విఠల్, గాయం తిరుపతి రావు, చిమట విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ విజయవంతానికి పిలుపు....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

సుప్రీం కోర్ట్ జస్టిస్ సీజే గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా,ఎంఆర్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు,పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 17న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆవుల రామరావు తెలిపారు.

మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో కూసుమంచి మండల కన్వీనర్ కొమ్ము ప్రభాకర్ రావు, కో-కన్వీనర్ ఇరుగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఎంజేఎఫ్ పాలేరు నియోజకవర్గ సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముదిగొండ మండల ఎంజేఎఫ్ నాయకులు నూకల రమణ, తిరుమలాయపాలెం ఎంజేఎఫ్ నాయకులు పోలేపొంగు వెంకన్న,నవిల బాబు,ఖమ్మం రూరల్ ఎంజేఎఫ్ నాయకులు వెలుతురు వీరకుమార్, పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోలేపొంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సభ్యులకు గుర్తింపు కార్డులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 11) మం డలంలోని గేట్ కారేపల్లి పెద్ద చెరువు మత్స్యసహకార సంఘం నూతన సభ్యులకు మంగళవారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పెద్ద చెరువు గిరిజన మత్స్యశాఖ సొసైటీ నూతన సభ్యులుగా 21 మంది అర్హత పొందినారు.వారికి గేటు కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సభ్యత్వ కార్డులను కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సెక్రటరీ కె.అనూష,కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయిన్ని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు,జక్కుల కుమార్,భానోత్ నాగార్జున,మత్య సొసైటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం వివిఎం బంజర్ గ్రామంలో కొలువైయున్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏ కొండూరు మండల కోడూరు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గుడిపూడి కోదండ రామయ్య అనంత సీతా రాములమ్మ జ్ఞాపకార్ధం వారి కుమార్తె వివిఎం బంజర్ గ్రామానికి చెందిన క గోగినేని పద్మావతి రమేష్ దంపతులు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇక పూజలు నిర్వహించి అన్న ప్రసాదా కార్యక్రమాన్ని ప్రారంభించారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 12 నవంబర్ 2025

# తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వం

**– టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ**

**– ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అందెశ్రీకి ఘన నివాళి**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



తెలంగాణ మట్టి వాసనకు ప్రతిబింబం అందెశ్రీ కవిత్వమని టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా రచయిత, కాలమిస్ట్ అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జర్నలిస్టులు నివాళు లర్పించారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో కె.రాంనారాయణ మాట్లాడుతూ నిరుపేద, నిరక్షరాస్యుడైన అందెశ్రీ గొర్రెల కాపరి నుండి ప్రజాకవిగా ఎదిగాడని అన్నారు. పల్లె జీవితంలోని కన్నీళ్లు, కష్టాలు, ప్రకృతిలో మార్పులు, మనుషుల బాధలను లోతుగా గమనించడం, అనుభవించడం ద్వారా అందెశ్రీ సహజసిద్ధమైన, హృదయాన్ని కదిలించే ఆసు కవిత్వంతో అతితక్కువ సమయంలోనే ప్రజాకవిగా ఎదిగారన్నారు. తన పాటలతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాంక్షను రగిల్చి లక్షలాది మందిని ఉద్యమ చైతన్యం వైపు నడిపించారన్నారు. ఆయన రాసిన జయజయహే తెలంగాణ' గీతం రాష్ట్ర గీతమైందన్నారు. ఆయన జీవితం, సాహిత్యం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, సహాయ కార్యదర్శి శివాజీ, నాయకులు మందా వెంకటేశ్వర్లు, టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అతిక్రమిస్తే లైసెన్సులు రద్దు

**-ఎరువులు, పురుగుమందు, విత్తన డీలర్లు నిబంధనలు పాటించాలి**

**– మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**





విత్తనాలు, ఎరువులు, పురుగుమందు విక్రయ డీలర్లు వ్యవసాయ చట్టాలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర స్పష్టం చేశారు. మంగళవారం మధిర రైతు వేదికలో డీలర్లు, సొసైటీ సీఈఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగుమందు విక్రయ డీలర్లు వ్యవసాయ చట్టాలకు లోబడి వ్యాపా రాలు చేసుకోవాలని సూచించారు. ప్రతి దుకాణం వద్ద ఖచ్చితంగా ధరల పట్టికలు ప్రదర్శించాలని, ఎమ్మార్పీకే ఉత్పత్తులు విక్రయించాలని, వాటికి రసీదులుఅందజేయాలన్నారు. ఎరువులు, పురుగుమందులకు దూరంగా విత్తనాల స్టాకు నిల్వ చేసుకోవాలన్నారు. ఎరువులను పిఓఎస్ మిషన్ ద్వారానే అమ్మాలని ఏ రోజు స్టాక్ ఆ రోజే రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.

ప్రతి డీలరు లైసెన్సులను షాపులలో ప్రదర్శించాలని రాబోయే యాసంగిలో యూరియాని రైతుల యొక్క విస్తీర్ణం ప్రకారం జాగ్రత్తగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులకు ఏ కష్టం కల్పించినా, మోసం చేసినా అటువంటి డీలర్లపై 6-ఏ కేసు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మధిర వ్యవసాయ అధికారి కె. సాయి దీక్షిత్ వ్యవసాయ విస్తరణ అధికారి జిష్ణు మరియు డీలర్లు పాల్గొన్నారు.

## విఎం బంజర్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం వి యం బంజరు గ్రామపంచాయతీ పరిధిలో ఐకెపి వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిసి శ్రావణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోటి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య ప్రసాద్, బాజీ నాయక్, రైతులు అంకమ్మరావు, రామారావు, శీను, ధనమ్మ, శైలజ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి ప్రగాఢ సంతాపం

**కూసుమంచి: సూర్య మేజర్ న్యూస్**

కూసుమంచి మండలంలోని మంగళ్‌తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ మంగ్య నాయక్, ధర్మతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామోజీ నాయక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. వారి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఓ ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు.

పార్టీ తరపున తన తరపున మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మాత్రమే ఇసుక కూపెన్లు- తహాశీల్దార్ మన్నె.ఉషా శారద

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఇందిరమ్మ ఇళ్లకు మాత్రమే ఇసుక కూపెన్లు జారీ చేస్తామని తహాశీల్దారు మన్నే. ఉషా శారద మంగళవారం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం మండల పరిధిలోని మీనవోలు,తక్కెళ్ళపాడు, సఖినవీడు ఇసుక రేవుల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు కూపెన్లు జారీ చేసినట్లు తెలిపారు. జేసీబీ తో ఇసుక తోడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇసుకను తోలుకోవచ్చని అన్నారు. ఐకెపి, డ్వాక్రా స్వయం సహాయక సంఘాల మహిళలు పర్యవేక్షణలో ఇసుక కూపెన్లు ఉంటాయని పేర్కొన్నారు. అక్రమార్కులు ఇసుకను రవాణా చేస్తే, ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని తహాశీల్దార్ హెచ్చరించారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అండర్-19 రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి...జాతీయ స్థాయి పోటీలకు బోదుల బండ కు చెందిన గండారపు వెంకటసాయి ఎంపికైయ్యారు .నేలకొ ండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన గండారపు వెంకటసాయి అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో ప్రతిభ చూపారు. ఆరు కిలోమీటర్లు,400 మీటర్లు పరుగు పందెంలో రెండు రజిత పథకాలను గెలుచు కున్నాడు. హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు స్థానికులు గుండు మహేష్, అనంతు రవి.కాసాని విగ్నేష్,చింతలపాటి లెనిన్ తదితరులు అభినందించారు.

## నూతన జి.ఎంను సన్మానించిన సింగరేణి బాధితులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
సత్తుపల్లి ఏరియాకి నూతనంగా నియమించిన జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు సమాచార హక్కు చట్టం తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నందు నాయక్ ఆధ్వర్యంలో బాధిత గ్రామాల సభ్యులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నందు నాయక్ మాట్లాడుతూ సింగరేణి గనుల పరిసర ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి అనేక సమస్యలతో పోరాడుతున్నారని, తమ బాధలు విన్నవించుకోవడానికి సత్తుపల్లి ప్రాంతంలో సంబంధిత అధికారుల లోపం ఉండేదని, సత్తుపల్లి ని సింగరేణి ఏరియాగా ఏర్పాటు చేసి జనరల్ మేనేజర్ నియామకం చేయడం ఆనందంగా ఉందన్నారు. జి.ఎం ఆధ్వర్యంలో ఇబ్బందులకు గురవుతున్న గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ గనులు తవ్వకాలన సమయంలో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురి కావడం సహజమని, సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎం.డి ఇస్రార్ అహ్మద్ (సత్తుపల్లి), విప్పవుప్పు.అప్పారావు(రేజర్ల),లకావత్.ప్రసాద్ (ఆర్.టి.ఐ స్టేట్ అడ్వకేట్), హలవత్.అర్జున (రుద్రాక్ష పల్లి),మారోజు.అశోక్(అంబేద్కర్ నగర్), ఎస్.కె నజీమ్ ప్రభావిత ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

### -రూ.30 వేల నగదు...నిత్యవసర వస్తువులు దగ్ధం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఓ ఇల్లు విద్యుత్ షార్ట్ షర్క్యూట్తో ఇల్లు దగ్ధమైంది. బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సుభద్ర అనే నివాసంలో అకస్మికంగా మంటలు వ్యాపిం చాయి.దీంతో ఇంట్లో ఉన్న వస్త్రాలు ,నిత్యవసర సరుకులు. రూ.30 వేల నగదు మంటలలో అహుతైయ్యాయి. స్థానికులు గమనించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.లేని పక్షంలో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొన్నారు. నగదు తో పాటు వివిధ నిత్యవసర సరుకులు, వస్త్రాలు వస్తువులు అన్ని కలిపి దాదాపు రూ.70 వేల కు పైగా నష్టపోయినట్లు బాధితురాలు పేర్కోన్నారు. తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకుంది.



జిల్లా విద్యాశాఖ అధికారి గా నియామకం అయిన చైతన్య జైని, బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

# పేదలకు ఆరోగ్య భరోసా!

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ : 83 మందికి రూ. 29 లక్షల సహాయం



ఖమ్మం (సూర్య బ్యూరో):
పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు న్యాయం చేస్తూ చర్యలు..

### -మొబైల్ యాప్..కాపస్ కిసాన్..ద్వారా నేరుగా లాభం
### -మధ్యవర్తుల దళాలను అడుకట్టి పెట్టి,రైతులకు నేరుగా లాభం చేకూరే సదా అవకాశం..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్





సింగరేణి(కారేపల్లి11)మండలంలోని అప్పయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ లక్ష్మీ కాటెక్స్ జిన్నింగ్ మిల్ నందు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వారిచే గడచిన రెండు సంవత్సరాలుగా రైతుల పత్తి విక్రయాలకు సంబంధించి సిసిఐ (CCI) కొనుగోలు కేంద్రాలు రైతులకు న్యాయమైన ధరలు అందేలా కృషి చేస్తున్నాయి. %ఖుఃఋఋఝుంఅ% ఇల్లందు వ్యవసాయ శాఖ అధికారి గ్రాడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం,2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,150 మంది రైతుల నుండి మొత్తం 32,725.10 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా,2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,629 మంది రైతుల నుండి 43,293.45 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన "కాపస్ కిసాన్" మొబైల్ యాప్ రైతులకు మరింత పారదర్శకంగా మరియు నేరుగా లాభదాయకంగా ఉండనుందని అధికారులు తెలిపారు.ఈ యాప్ ద్వారా రైతులు తమ పత్తి విక్రయానికి సంబంధించిన వివరాలను నేరుగా నమోదు చేసుకోవచ్చు. దీంతో మధ్యవర్తుల దళాలను చెక్ పెట్టి రైతులకు నేరుగా లాభం చేకూరే అవకాశం ఉంటుంది.అధికారులు రైతులకు సూచిస్తూ,పత్తి విక్రయానికి తీసుకురావడానికి ముందు తేమ శాతం 12% కంటే తక్కువగా ఉంచే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.తక్కువ తేమ ఉన్న పత్తికి మంచి ధర లభిస్తుందని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ఈ హెల్ప్ డెస్కులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైతులకు సేవలు అందిస్తాయి. అధికారులు రైతులను పిలుపునిస్తూ %-% ప్రభుత్వం చేపడుతున్న పారదర్శక విధానాలను సద్వినియోగం చేసుకోవాలని, మంచి నాణ్యత కలిగిన పత్తిని తక్కువ తేమతో సిసిఐ కేంద్రాలకు తీసుకువచ్చి అధిక లాభాలు పొందాలని సూచించారు.

## త్రివేణిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్



త్రివేణి పాఠశాలలో మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసారు. ఆయన గౌరవార్థం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008, సెప్టెంబరు 11న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా విద్య, జాతీయాభివృద్ధికి, సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలను నేడు స్మరించుకుంటూరు. ఈ రోజు చదువు విలువ గురించి అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తద్వారా ప్రజలకు విద్య ఆవశ్యకతపై అవగాహన పెంచి, ఎక్కువ మంది పిల్లలను స్కూళ్లకు రప్పించే ఏర్పాట్లు చేస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 17న పెన్షనర్ల మహాధర్నాను జయప్రదం చేయండి

**-ఎస్జీపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం**




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఉదాసీన వైఖరికి నిరసనగా ఈనెల 17న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి )రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి)సమావేశం మంగళవారం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన కృషి భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో -మేరీ ఏసుపాదం మాట్లాడుతూ దాదాపు 18 మాసాలుగా పెన్షనర్లకు రావాల్సిన నగదు బకాయిలను చెల్లించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా -వైఫల్యం చెందిందన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులు తమ భవిష్యత్తు జీవితాన్ని గురించి కొన్ని ప్రణాళికలను - రూపొందించుకుంటారని ప్రభుత్వ వైఖరి ఆ ప్రణాళికలతో పాటు ఉద్యోగ విరమణ చేసిన వారి ఆలోచనలను ఛిద్రం చేసిందని ఆమె - ఆరోపించారు. ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న సమయంలో పొదుపు చేసుకున్న డబ్బులను సైతం ప్రభుత్వం ఇవ్వలేకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆమె అన్నారు. పెన్షనర్ల బకాయిలతో పాటు పెన్షనర్లకు సంబంధించిన పలు సమస్యలు పెండింగులో ఉన్నాయని ఆమె తెలిపారు. హెల్త్ కార్డులు వస్తున్నాయని లీకులిస్తున్నారని,డివి, పిఆర్సి గడువు తీరినా




ఆచరణలోనికి రాకపోవటం శోచనీయం అని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 10వేల మందికి పైగా పెన్షను దారులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసి ఆధ్వర్యంలో ఇందిరా పార్కులో ధర్నా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం దిగి వచ్చి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేంత వరకు వివిధ రూపాలలో -ఆందోళనలను కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా 17న జరిగే మహా ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు పెదమాళ్ల సత్యనారాయణ, శ్యాంసుందర్, కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణమూర్తి, ఉడుగు సుధాకర్, తాడి అంజలి, దుగ్గినేని శ్రీనివాసరావు, నూతలపాటి నాగేశ్వరరావు, ఆదినారాయణ, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్ చిరస్మరణీయులు

**-దేశానికి ఆయన సేవలు మరువలేనివి**

**-కార్పొరేటర్ షేక్ మక్బూల్**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం స్వాతంత్ర సమరయోధుడు, విద్యావేత్త అబుల్ కలాం ఆజాద్ చిరస్మరణీయుడనీ, దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నారు. మంగళవారంఖమ్మం నగరం 23 వ డివిజన శాంతినగర్ కమిటీ హాల్ లొ మౌలన అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ మక్బూల్ మాట్లాడుతూ స్వాతంత్య్ర సమర యోదుడు, బారత తొలి విద్య శాఖమంత్రిగా పనిచేసి అనేకమంది ప్రశంసలను పొందారన్నారు. సౌది అరేబియా మక్కాలో జన్మించిన అబుల్ కలాం దేశ స్వాతంత్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. 1905 - 1907 సంవత్సరంలో అల్ అజార్ యూనివర్సిటీ తో పాటు పిజు సాహిత్య అకాడమీ, లలితకళా అకాడమి, యుజిసి మొదలైన ప్రముఖ విద్య సంస్థలను స్థాపించారన్నారు. తత్వశాస్త్రం, గణితం అరబిక్, పెర్షియన్ భాషలలో నైపుణ్యం కలిగిన విద్యావేత్త అని పేర్కొన్నారు. అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్ అయినప్పటికీ అబుల్ కలాం అనే బిరుదు తోనే ప్రఖ్యాత పేరుగాంచారని పేర్కొన్నారు. పండితుడు, కవిగా అరబిక్, ఇంగ్లిష్ ఉర్దూ, హిందీ పెర్షియన్ బెంగాలీ అనేక భాషలలో ప్రావిణ్యుడుగా పేరు సాధించారన్నారు. 11 సంవత్సరాల పాటు విధ్యా శాఖ మంత్రిగా పని చేశారని 1912లో ఉర్దూలో ఆల్ హిలాల్ వార పత్రిక ప్రారంబించి హిందు-ముస్లిం ఐక్యత కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. 1920 లో జాతీయ కాంగ్రెస్ లో పనిచేసిన అబుల్ కలాం 1940-46 కాంగ్రెస్ అధ్యక్షులుగా విభజనకు వ్యతిరేకంగా ఖిలాజిత్, సహాయనిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో కీలకంగా పాల్గొన్న ఆయన 10 సంవత్సరాల జైలు శిక్ష సైతం అనుభవించిన మహా వ్యక్తి అని ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర కార్యదర్శి ఎస్.కె సకిన నాయకులు ఉస్మాన్, ఎస్.కె లాల, సలీం,యువజన నాయకుడు ఎస్.కె మునావ్ ,స్రవంతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు.రైతులను ధాన్యం కొనుగోలు ఏ విధంగా జరుగుతున్నది,నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని అమ్ముతున్నారా? లేదా,ధాన్యాన్ని శుభ్రపరిచే విధానం పైన రైతులను అడిగి తెలుసుకున్నారు.మండలంలోని అన్ని కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా రైతులు వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించిన మిల్లులకు పంపాలని,మిల్లులనుండి వెంటనే రశీదులు పొంది ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో ఆన్లైన్ చేసే విధంగా పని చేయాలని సిబ్బందికి సూచించారు.రంగం బంజర ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా కొనుగోలు చేయాలని,మాయిశ్చర్ వచ్చిన తర్వాతే రైతుల తరపున హమాలీలకు గన్ని బ్యాగులను ఇచ్చి కాటాలు వేసి మిల్లులకు పంపాలని ఆదేశించారు.ప్రతి రోజు పూర్తయిన రైతుల వివరాలను అదే రోజు పుస్తక నిర్వహణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీలత జిల్లా సివిల్ సప్లై అధికారి, మండల వ్యవసాయ అధికారులు తాజుద్దీన్ ఏఈఓ త్రివేణి,మండల రెవెన్యూ అధికారులు ఏపీఎం రవికుమార్,సిసి సీతా మహాలక్ష్మి, సెంటర్ నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల నాయి బ్రాహ్మణ వన సమారాధన

**ఎరుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**



జమలాపురం శ్రీ వెంకటేశ్వర నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల నాయి బ్రాహ్మణ వన సమారాధన (వనభోజనములు) కార్యక్రమం జమలాపురం వాసిరెడ్డి దుర్గాప్రసాద్ మామిడి తోటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి పాలు పొంగళ్ళు చేశారు. ఈ వన సమారాధన కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాష్ట్ర ఆర్టిఏ డైరెక్టర్ గజ్జల్లి వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సేవా సంఘ ఐక్యవేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూముల నాగభూషణం హాజరయ్యారు.వారిని మండల నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు కార్తీక మాసం సందర్భంగా కార్తీక వనసమారాధన కార్యక్రమం మండల స్థాయిలో జమలాపురం గ్రామంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.నాయి బ్రాహ్మణ సోదరులు అందరూ కలిసికట్టుగా ఉండి వారి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని అన్నారు.నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులకు ఎటువంటి అవసరం ఉన్న ముందుండి పనిచేస్తామని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయిబ్రాహ్మణ సోదర సోదరీమణు లందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు హరినాథ్, జిల్లా ఐక్యవేదిక గౌరవాధ్యక్షులు ఆలేటి వెంకటప్పయ్య, గౌరవ సలహాదారు లింగంపల్లి అప్పారావు,సింగారపు చంద్రమౌళి,మండల అధ్యక్షులు లింగంపల్లి శివరాం,గౌరవఅధ్యక్షులు వేములపల్లి శంకర్, ఉయ్యూరు. శ్రీనివాసరావు ,నాగరాజు,వినుకోల్లు సాయిబాబు, నాగుల్వంచ శ్రీనివాసరావు,రామ్మూర్తి, నాగేశ్వరరావు,సాయిరాం వేణు,తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నాయిబ్రాహ్మణ సంఘం వన సమారాధన

**మధిర ఆర్సి, సూర్య మేజర్ న్యూస్**





కుల సంఘటితానికి ఒక మంచి ఉదాహరణ వన సమారాధనలు. మంగళవారం రాష్ట్ర, జిల్లా, మండల నాయి బ్రాహ్మణ బాధ్యుల ఆధ్వర్యంలోఎర్రుపాలెం మండలం జమలాపురం లోని వాసిరెడ్డి ప్రసాద్ మామిడి తోటలో ఎర్రుపాలెం మండల నాయి బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్టిఏ డైరెక్టర్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సమైక్య అధ్యక్షులు గజ్జల్లి వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. సంఘ సభ్యులు సంఘటిత మయ్యేందుకు ఈ సమారాధనలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.ఈ వన సమారాధనలో మహిళలు విశేషంగా పాల్గొని ఉసిరి తులసి రావి చెట్లను పూజించి కార్తీకదీపం వెలిగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, యువత మరియు విద్యార్థుల కోసం ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ జిల్లా ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఆలేటి సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఆలేటి వెంకటప్పయ్య, జిల్లా గౌరవ సలహాదారులు లింగంపల్లి అప్పారావు, అలాగే బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదార హరినాథ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు కే శ్రీహరి, రాష్ట్ర గౌరవ సలహాదారులు వేదిక సలహాదారులు ఆర్ నరసింహారావు,ఎం హనుమంతరావు కే కనకయ్య, ఎర్రుపాలెం ఐక్యవేదిక అధ్యక్షులు లింగంపల్లి శివరాం,గౌరవ అధ్యక్షులు వేములపల్లి శంకర్ మరియు కార్యక్రమం నిర్వాహకులు వెల్లంకి నాగరాజు పాల్గొన్నారు.




## మెగా జాబ్ మేళాతో యువతకు చేయూత

- మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ 10లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 12 నవంబర్ 2025

## నేడు పాల్వంచలో సిపిఐ జిల్లా స్థాయి మీటింగ్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల–పట్టణ కార్యదర్శుల సమావేశం బుధవారం పాల్వంచ కేఎల్ఆర్ డిగ్రీ కళాశాల రోడ్డులోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నిర్మాణ బాధ్యుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ వంద సంవత్సరాల



వేడుకలు, రాష్ట్ర, జిల్లా ప్రచార జాతాలు, పైలాన్ల ఏర్పాటు, జనసమీకరణ, జనసేవాదళ్ క్యాంపుల నిర్వహణ, స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సభ్యత్వం, పునరుద్ధరణపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.



## మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
భారత రత్న, భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి హాజరై మౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు అపారమని అన్నారు. ఆయన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా



విధానానికి పునాది వేయడంతో పాటు పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు మార్గం చూపారని వివరించారు.మౌలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మిగతా 2లో



## గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమాలలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్)**
గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాధ్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు ఈనెల 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం–డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించారు.

మిగతా 2లో



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనంతోగు గ్రామ పంచాయతీలోని తిర్లాపురం గ్రామం నుండి పాయం సూరయ్య ఆధ్వర్యంలో 90 తునికిబండల,ఇప్పనపల్లి గ్రామాల నుండి మోకాల శేఖర్ సారాధ్యంలో 110 కుటుంబాలు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



సమక్షంలో సాధనంగా కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. మిగతా 2లో

## ఇల్లందులో జెండా ఎత్తివేసిన జెకె 5 ఓసి

- కొత్త బొగ్గు గని కోసం కార్మికుల ఎదురుచూపులు
- జీకే 5 ఓపెన్ కాస్ట్ షిఫ్టింగ్ పనుల్లో అధికారులు
- కోయగూడెం, కొత్తగూడెం ఓ సి లకు ఉద్యోగుల బదిలీలు 10లో



# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత, విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన చూపిన మార్గం నేటికీ విద్యావేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం, రాష్ట్రం అభి వృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభి వృద్ధి కోసం అనేక సంక్షేమ పథ కాలు అమలు చేస్తున్నాయని తెలి పారు. అర్హులందరూ ఈ పథకా లను సద్వినియోగం చేసుకుని తమ జీవితాన్ని అభివృద్ధి దిశగా నడిపిం చుకోవాలని సూచించారు.ప్ర స్తుతం భారతీయులు ప్రపంచవ్యా ప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే, దానికి పునాది మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చూపిన విద్యా దార్శనికతే నని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ అధికా రిని విజయలక్ష్మి, ఐడిఓసి అధికా రులు, సిబ్బంది, అన్ని శాఖల అధి కారులు పాల్గొన్నారు.



# ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రం

- అవస్థలు పడుతున్న రైతాంగం

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలులో తెలంగాణ మొదటిస్థానంలో ఉందని ఇటీవలే ప్రకటన వెలువ డగా అశ్వారావుపేట ధాన్యం కొను గోలు కేంద్రం ఇంకా ప్రారంభం కాలేదు. గత వారం రోజులుగా కొందరు రైతులు కొనుగోలు కేం ద్రం వద్ద ధాన్యం ఆరబెట్టుకొని ఇకనే కొంటారని ఆశగా ఎదురు చూస్తూ గడిపేస్తున్నారు.ఇదిలా ఉం డగా రైతులకు కనీస సదుపా యాలు కల్పించటంలో అధికా రులు విఫలమయ్యారు. గత వారం రోజులుగా కొందరు రైతులు తమ ధాన్యం ట్రాక్టర్లలో తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం సమీపంలోనే ఆరబెట్టుకొని కొనుగోలు ప్రారంభ మవుతుందేమోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల కొనుగోలు ప్రక్రియ మొదలుకావడమే కాకుం డా, రైతులకు కనీస సౌకర్యాలైన నీటి, నీడ, తూలమాపు సదుపా యాలు కూడా లభించట్లేదు. రైతులు మాట్లాడుతూ సూర్యర శ్మిలో ధాన్యం కాపాడటమే ఒక సవాలు అయిందని, కేంద్రం ప్రా రంభం ఆలస్యం అయితే ధాన్యం నాణ్యత దెబ్బతింటుందని ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధి కారులు వెంటనే చర్యలు తీసుకొని కొనుగోలు ప్రక్రియ ప్రారంభించక పోతే తమ శ్రమ వృథా అవుతుం దని రైతులు తెలిపారు.స్థానిక వ్యవసాయ అధికారులు, సివిల్ సప్లైస్ విభాగం అధికారులు తక్షణ మే స్పందించి కొనుగోలు కేంద్రం ప్రారంభించి కనీస సదుపాయా లను కల్పించాలని రైతాంగం డిమాండ్ చేశారు. ప్రస్తుత ధాన్యం కొనుగోలు కేంద్రం స్థలాన్ని బ్లెడ్ ట్రాక్టర్ చే క్లీన్ చేపించారే గాని ఎటువంటి వస తులు రైతుకు కల్పించలేని పరిస్థితి. ఇన్చార్జ్ సెక్రటరీ కు ఒక రైతు ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు కోరగా మీకెందుకు నేను ఉన్నా కదా నేను చూసుకుంటాను మీ విషయాన్ని అని మాట్లాడటం మిగతా రైతులకు ఆ భరోసా కల్పించకపోవడంతో మిగిలిన రైతులకు అనేక అనుమా నాలకు దారితీస్తుంది.



# గంజాయి రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి

(మొదటిపేజీ తరువాయి)

ముందుగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లా డుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా, వారికి అవగాహన కల్పించడం, గంజాయి అక్రమ రవాణాను అడ్డు కోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేప డుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరి




స్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసర మైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభిం చారు.1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు,ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్,కొత్త గూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, లక్ష్మీదే విపల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేప డుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు చేరుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు రెండు లక్షల రూపాయలు, రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా,వరి పండించిన రైతులకు రూ 500 బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణ సౌకర్యం, యువతకు 60 వేల ఉద్యోగాలు భర్తీ గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ 5 లక్షల నుండి రూ 10 లక్షలు పెంపు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు లాంటి మహోత్తర మైన పథకాలు అమలు పరుస్తున్నామని కార్య కర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, మాజీ ఎంపీపి పడిగ సమ్మయ్య, పెండకట్ల పాపారావు, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్, కిసాన్ సెల్ అధ్యక్షులు మోకాల శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నులకతాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల వెంకన్న, అతహర్, కోర్స నాగేశ్వరరావు, కరక పల్లి సుధాకర్, కాంతు, భరత్, రవి, రాము,



గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి వెంకన్న, వగలబోయిన సతీష్, చిరంజీవి, పాయంచంద్రం యూత్ నాయకులు సుతారి కృష్ణ, పివిఆర్ యువసేన కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ గలిగే సమ్మక్క, ఊకే ఈశ్వరి, గొగ్గెల నందిని, పర్వీన్, కుర్ర కమల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ రహిత, మారకద్రవ్య రహిత సమాజ నిర్మిద్దాం

- సర్కిల్ ఇన్స్పెక్టర్ పింగళి నాగరాజు ఎస్ఐ యయాతి రాజు
- అగ్రికల్చర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

ప్రోఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వద్యాలయంలోని స్థానిక వ్యవసాయ కళా శాలలో ర్యాగింగ్ రహిత, మారకద్రవ్య రహిత సమాజ నిర్మాణం గురించి అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతి యువకులు లక్ష్య సాధన వైపు కృషి చేయాలని, తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని, మంచి అలవాట్లు అవ లంచించుకోని సమాజంలో ఉన్నత స్థాయికి ఏదగాలని విద్యార్థులకు సూచించారు.ర్యాగింగ్ లేదా మారకద్రవ్యాలు వాడకం కాని లేదా వాటి సరఫరాకి సంబందించి ఎవరైన అందులో బాగంగా ఉన్న కఠిణ చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్ మాట్లాడుతూ కళాశాల చరిత్రలో ఎన్నడూ ర్యాగింగ్ లేదని ఇకముందు కూడా ర్యాగింగ్ జరగకుండ తగిన చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ర్యాగింగ్ బారిన పడకుండా ప్రతీ




రోజు ర్యాగింగ్ స్క్వాడ్, యాంటీ ర్యాగింగ్ కమిటి సభ్యులు పర్యవేక్షిస్తారని తెలిపారు. కళా కాలలో ఎవరైన ర్యాగింగ్ చేసిన, మారకద్రవ్యా లకు సంబందించి చెడు వ్యసనాలు ఉన్నాయని తెలిసిన వారిపై కఠిణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.విద్యార్థులు కార్యసిద్ధిలో తమ భవిష్యత్తు ప్రణాళికల సరించి ఆలోచించా లని, పోటి ప్రపంచంలో వ్యవసాయ అభివృద్ధిలో బాగం కావాలని వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ యయాతి రాజు విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ర్యాగింగ్, చెడు వ్యసనాలకు పాల్పడితే ఎలాంటి చర్యలు ఉంటాయో తెలిపారు. డా. ఐ. వి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్ల తో కళాశాల లో ప్రవర్తించాలని సూచించారు. ప్రతి క్షణం విద్యార్థుల నడవడి కను గమణిస్తూ బోదన సిబ్బంది ఉంటారని తెలిపారు. డా.కె.శిరీష మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో తాము గడిపే సమయం ఎంతో అమూల్యమైనది, కావున ఆ సమయాన్ని వారి నైపుణ్యాలు, మంచి జ్ఞానాన్ని సంపాదించడానికి ఉపయోగించాలి కాని చెడు దారులు, చెడు వ్యసనాలు గురించి అస్సలు ఆలోచించే సమయమే ఉండరాదని సూచించారు.ఈ కార్యక్రమాన్ని డా. ఎమ్. రాంప్రసాద్ (ఓఐఎస్ఏ) నిర్వహించారు.ఇం దులో బాగంగా కళాశాల విద్యార్థులు, బోదన సిబ్బంది ర్యాగింగ్ రహిత, మారకద్రవ్య రహిత ప్రతిజ్ఞను చేశారు . ఈ కార్యక్రమంలో డా.టి.శ్ర వణ్ కుమార్, డా. ఎ. శ్రీజన్, కళాశాల బోధనే తర సిబ్బంది, మొదటి, రెండవ సంవత్సర విద్యార్దిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక..

- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ టీ బాలరాజు...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కు చెందిన 12 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని గురుకులం ప్రిన్సిపాల్ టి బాలరాజు మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జోన్ లోని ఈనెల 6, 7, 8, తేదీలలో మర్రిపెడ లో జరిగిన 11 జోనల్ స్థాయి పోటీలలో గురుకులం లోని 12 మంది విద్యార్థులు అండర్ 17 హ్యాండ్ బాల్ లో మొదటి స్థానం , 19 క్యారంలో మొదటి స్థానం ,19 డిస్కస్ త్రో తృతీయ స్థానం సాధించడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు . ప్రతిభ కనబరిచిన చల్లా రిషి, చల్ల రిత్విక్, చంద్ర, ఆదిత్య, మనోజ్, గౌతమ్, శ్రీ చరణ్, కార్తీక్, వంశీ, సుఖేందర్ నాగభారత్ ను గురుకులంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం అభినందించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలన్నారు.

## అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని కాకర్ల గ్రామంలో మంగళవారం చావా సురేష్ భార్గవి దంపతుల కుమార్తె రాగ అమృత అన్నప్రాసన వేడుకను నిర్వహించారు. ఈ వేడుకకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై చిన్నారి రాగ అమృత ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ, కాంగ్రెస్ నాయకులు చెరుకుమల్లి నవీన్ కుమార్, పాతర్లపాటి వెంకయ్య, సోబ్బన్ని లాలయ్య, కంచిపోగు రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## శిథిలావస్థకు చేరిన ఐరన్ ఫుట్ బ్రిడ్జి

- పరిశీలించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

ఏడూళ్ల బయ్యారం బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి గ్రామం కిందిగుంపు లో గల ఫుట్ బ్రిడ్జి ని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. బ్రిడ్జి శిధిలావస్థకు చేరి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని గ్రామస్తుల నుండి ఫిర్యాదులు రావడంతో ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిధులు కేటాయించారని త్వరలోనే త్వరలో పనులు ప్రారంభమైతాయని ఎంపీఓ తెలిపారు. అనంతరం గ్రామస్తులను అడిగి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యతోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యం

- మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**




మైనార్టీల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా అన్నారు. భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అతిథిగా హాజరై మాట్లాడుతూ మైనార్టీలను విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకుల పాఠశాలు, కళాశాలు 204 పైగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో సుమారు 40 మంది విద్యార్థులు మెడిసిన్ లో కన్వీనర్ కోటాలో సీట్లు సాధించారని, అదేవిధంగా అనేక మంది విద్యార్థులు ఇంజనీరింగ్ సీట్లు సైతం సాధించారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు 10 మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ యేడాది 15 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కళాశాలలు మంజూరు చేయగా అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు బాలుర, ఖమ్మం జిల్లాకు బాలికలకు సిఓఈ కళాశాలలు మంజూరు కావడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు కూడా ప్రారంభం కానున్నాయని, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మైనార్టీ గురుకులాలలో నిష్టార్థులైన ఉపాధ్యాయ బృందం చే బోధన తరగతులు నిర్వహించడం జరుగుతుందని కావున మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవన్ మైనారిటీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో చేరికలు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సమక్షంలో సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం కాచనపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ ముజీబ్, పూణెం లక్ష్మీనారాయణ సిపిఐ పార్టీలో చేరారు. వారికి సాబీర్ పాషా సిపిఐ పార్టీ కండవలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గొగ్గల కృష్ణ, ఆళ్లపల్లి మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు, పాపారావు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల పొలంబాట

- సొంత రిపేర్లతో ప్రమాదాలకు గురికావద్దు..
- విద్యుత్ శాఖ డిఈ కృష్ణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

విద్యుత్ కు సంబంధించిన సమస్యలను సొంత రిపేర్లు చేసుకొని ప్రమాదాలకు గురికావద్దని విద్యుత్ శాఖ డి కృష్ణ సూచించారు. మండల పరిధిలోని జానకిపురం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డిఈ కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని, రైతులు మోటార్ లకు తప్పనిసరిగా కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విద్యుత్ కు సంబంధించిన ఏవైనా పనులను విద్యుత్ శాఖ అధికారులతో మాత్రమే చేయించుకోవాలని కోరారు.మండలంలోని రైతులు, వినియోగదారులు విద్యుత్ సమస్యలు తలెత్తితే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని




కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి రవికుమార్, ఏఈ సాయి తరుణ్, సిబ్బంది, పలు శాఖల అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com

# ఇల్లందులో జెండా ఎత్తివేసిన జెకె 5 ఓసి

- కొత్త బొగ్గు గని కోసం కార్మికుల ఎదురుచూపులు
- జీకే 5 ఓపెన్ కాస్ట్ షిఫ్టింగ్ పనుల్లో అధికారులు
- కోయగూడెం, కొత్తగూడెం ఓ సి లకు ఉద్యోగుల బదిలీలు

**ఇల్లందులో జెకె 5 ఓసి చిట్టచివరి బొగ్గుగనా...?**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– ఒకనాడు 12 వేల మంది సింగరేణి ఉద్యోగులతో కలకలలాడిన ఇల్లందు బొగ్గు గనులు నేడు వెలవెలబోతున్నాయి. పట్టణ జనాభాలో అత్యధిక శాతం ఆనాడు సింగరేణి కార్మిక కుటుంబాలే ఉండేవారు. బొగ్గు గనులను ఆసరా చేసుకుని ఇతర ప్రాంతాల నుండి వివిధ రకాల వ్యాపారులు, ప్రజలు ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఒక పట్టణం లోనే కాకుండా చుట్టుపక్కల పల్లెటూర్లలో కూడా సింగరేణి కార్మిక కుటుంబాలు ఉండేటివి. కాలానుగుణంగా బొగ్గునిక్షేపణలు తగ్గుతుండటంతో అనేక మంది ఇక్కడ నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు.దీనంతటికీ కారణం ఇల్లందు ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు అడుగంటి పోవడమేనని చెప్పవచ్చు. అయితే ఇందుకు ప్రత్యామ్నాయంగా గత ఏడాదికాలంగా నూతన బొగ్గు గని ఏర్పాటు కోసం జరుగుతున్న ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయా లేదా అన్న అనుమానాలు పట్టణ ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి. ఇల్లందు బొగ్గు గనులకు పుట్టినిల్లు అయినప్పటికీ కనీసం ఇక్కడ శాశ్వతంగా నిలిచిపోయే ఏ ఒక్క పని యజమాన్యం ముందు బడి చేయలేకపోవడంతో రానున్న తరాలకు కనీసం బొగ్గుకు సంబంధించిన ఆనవాళ్లు కూడా కనిపించక పోవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు . జె కే 5 ఓసి లో అత్యధికంగా ఒకనాడు 350 మంది పనిచేస్తుండేవారు చివరికి ఆ సంఖ్య 95 కు చేరింది. ఇందులోనూ ఇప్పటికే సగం మందికి పైగా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో పూస పెల్లి ఓసి పై నీలి నీడలు కమ్ముకొని పోతుండటంతో ఇల్లందులో జెకె పై ఓ సి చిట్టచివరి గని అవుతుందా అని అనుమానం కలుగుతుంది. ఉత్పత్తి ఉత్పాదకతలో ఈ గని అనేకసార్లు ప్రథమ స్థాయిలో నిలిచి అవార్డులు సాధించింది. అంతేకాకుండా రెండు మూడు పర్యాయాలు వంద కోట్ల వార్షిక ఆదాయాన్ని కూడా సంస్థకు సాధించి పెట్టింది.








### సామాను షిఫ్టింగ్ లో అధికారులు

పూసపల్లి ఓసి కి యజమాన్యం ఇప్పటివరకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో జెకె పై ఓ సి లోని మిషనరీ ఇతర సామాన్లను షిఫ్ట్ చేసే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. బంపర్లు, శవల్స్ ను ఇంతకు ముందే ఒక్కొక్కటిగా ఇతర ప్రాంతాలకు తరలించారు. వాటి వెంట ఉన్న అనేకమంది కార్మికులను, సూపర్వైజర్స్ ను, ఆపరేటర్లను కె ఓ సి, జీకే ఓ సి లకు బదిలీ చేశారు. అయితే ఈ గనిలో బొగ్గు నిలువలు లేకున్నా కొత్త ఓసి వస్తుందేమోనని ఉద్యోగులను బదిలీ చేయకుండా ఇప్పటివరకు వేచి చూశారు. కార్మికులను కూర్చోబెట్టి వేతనాలు చెల్లించలేక పై అధికారుల ఆదేశాలతో కొంతమందిని బదిలీ చేశారు. అయితే రొంపేడు ఓసి పనుల పర్యవేక్షణ నిమిత్తం కొందరిని ఇక్కడే ఉంచారు.

### కొత్త ఓసి లో బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వాళ్లకేనా...?

నూతనంగా ప్రారంభించబోయే రొంపేడు ఓసి లో బొగ్గు వెలికితీత పనులను ప్రైవేటు వాళ్లకు అప్పగించినట్లు తెలుస్తుంది. అయితే ఇందుకు సంబంధించిన టెండర్ లను గతంలో పిలిచారని,వాటి కాల పరిమితి కూడా పూర్తిగా కావస్తున్నదని, మళ్లీ కొత్తగా టెండర్లను ఆహ్వానించి పనులను ప్రారంభిస్తారేమోనని ప్రజలు అనుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వపరంగా ఓసికి అన్ని అనుమతులు వచ్చినప్పటికీ రైతుల భూముల విషయంలో సరియైన క్లారిటీ లేకపోవడంతో జాప్యం జరుగుతున్నదని తెలుస్తుంది.

### సింగరేణి కార్మికుల తోటే బొగ్గు వెలికి తీయాలి

ఇదిలా ఉండగా ఒకవేళ నూతనంగా ఇల్లందులో ఓసి ఏర్పాటు జరిగితే బొగ్గును సింగరేణి కార్మికులే వెలికి తీయాలని, ప్రవేట్ పరం చేస్తే ఊరుకునేది లేదని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి. అయితే ఇప్పటికే యజమాన్యం ప్రైవేట్ వారికి అప్పగించడం పూర్తి అయిందన్న వార్తలు కూడా మరోవైపు వినిపిస్తున్నాయి. ప్రవేట్ పరం చేస్తే మాత్రం సింగరేణి కార్మికులంటూ ఎవరు ఉండరని, బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన ఇల్లందుకు మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తమంత కృషి చేస్తామని అంటున్నారు.



## మెగా జాబ్ మేళాతో యువతకు చేయూత

- మండల అధ్యక్షులు పిరినాకి నవీన్

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 19వ తేదీన మణుగూరులోని భద్రాద్రి స్టేడియంలో జరుగు మెగా జాబ్ మేళా యువతకు చేయూతనిస్తుందని.. మండలంలోని నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ కోరారు. మంగళవారం మండల నాయకుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని 100 మెగా కార్పొరేట్ కంపెనీలు ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని 4వేల ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో సిఎం రేవంత్ రెడ్డి, సింగరేణి సి, ఎండీ బలరాంతో మాట్లాడి ఇంత గొప్ప అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలకు అందించిన ఘనత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుదని పినపాక నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో సాంకేతికపరంగా అభివృద్ధి చేయడంతో పాటు ఈ జాబ్ మేళాద్వారా నిరుద్యోగ యువతకు వేలాది ఉద్యోగాలు కల్పించిన ఘనత ,చరిత్ర ఒక్క పాయం వెంకటేశ్వర్లుకే చెందుతుందని వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు ఎండి రహీం, మండల నాయకులు గాండ్ల సురేష్, బొజ్జా త్రిమూర్తులు, అప్పన నరేష్,కొర్లకుంట అప్పారావు,వాసంశెట్టి వెంకట్రావు, బత్తుల శీను, దేగల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా సిలివేరి సత్యనారాయణ

- మాజీ ఎమ్మెల్యే హరిప్రియకు కృతజ్ఞతలు
- పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పాటుపడతా
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సిలివేరి

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

భారత రాష్ట్ర సమితి పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులుగా ఉద్యమనేత సిలివేరి సత్యనారాయణ నియమితులయ్యారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడిగా సిలివేరికి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జి బానోత్ హరిప్రియ నాయక్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన సిలివేరి సత్యనారాయణ మాట్లాడుతూ తనను నమ్మి పట్టణ అధ్యక్షుడిగా తనను నియమించినందుకుగాను అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నాపై నమ్మకంతో అప్పగించిన ఈపదవి బాధ్యతను స్వీకరిస్తూ అనుక్షణం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేస్తూ కార్యకర్తలు, నాయకులు, వివిధ విభాగాల వారిని అనుసంధానం చేసుకుంటూ పార్టీ ప్రతిష్ఠ, నిర్మాణం కోసం శతవిధాలా కృషి చేస్తానని తెలియజేశారు. పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసేవారికి బిఆర్ఎస్ పార్టీలో సముచితస్థానం కచ్చితంగా లభిస్తుందని తన నియామకంతో మరోమారు రుజువైందని పార్టీ పట్టణ అధ్యక్షులు సిలివేరి సత్యనారాయణ పేర్కొన్నారు. కాగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన సిలివేరికి పార్టీశ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## బొల్లోరి గూడెం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంహెచ్ఓ

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)

ఉలవనూరు పీహెచ్సీ పరిధిలోని బొల్లూరు గూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను డిఎంహెచ్వో తుకారాం రాథోడ్ మంగళవారం సందర్శించారు. రికార్డులు, వ్యాక్సిన్ను పరిశీలించి స్థానిక సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. విధులు చేరిన తొలిసారిగా పాల్వంచ రావడంతో డా.సుకృత,సిహెచ్ఓ కనకదుర్గ, డీఎంవో మోహన్ స్వాగతం పలికారు.







# మెరుగైన వైద్య సేవలకు ఆధునీకరణ చర్యలు అవసరం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆధునీకరణ చర్యలు అత్యవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు.ఆసుపత్రి సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన ఆధునీకరణ చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం, వైద్య పరికరాల అవసరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆపరేషన్ థియేటర్ విభాగాన్ని పరిశీలించి, ఆధునీకరణ కోసం అవసరమైన అత్యాధునిక పరికరాలు, సాంకేతిక వినియోగం, ప్రస్తుత సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బందితో చర్చించారు. ఆసుపత్రి భవనం పైభాగంలో నీటి లీకేజ్ సమస్యను గమనించిన కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను పిలిచి వెంటనే లీకేజీ నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన ప్రసూతి విభాగం, శిశు సంరక్షణ విభాగం, అత్యవసర వైద్య విభాగం, వార్డులను సందర్శించి పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, రోగుల సేవా ప్రమాణాలను పరిశీలించారు. అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి. పరిశుభ్రతలో నిర్లక్ష్యం చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి. పరిశుభ్ర వాతావరణంలోనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది," అని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా యూనిఫార్మ్‌లు ధరించాలని, అవసరమైతే వారందరికీ యూనిఫార్మ్‌లు అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది నర్సుల కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి తాత్కాలికంగా నర్సులను నియమించడానికి అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కూడా తెలిపారు.ఇటీవల సిఎంఆర్ బృందం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అందిస్తున్న సేవలను ప్రశంసించిందని, ఈ విజయానికి కృషి చేసిన వైద్యులు, నర్సులు, పారిశుద్ధ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించి సన్మానించారు.జిల్లా ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి ఆదర్శంగా నిలవాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఆధునీకరణ దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్‌ఓ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆరోగ్య విభాగాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్

# సద్వినియోగం చేసుకోండి

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 10నుండి 15 వ తేదీ వరకు మణుగూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు లో స్పెషల్ లోక్ అదాలత్" ఉందని సి ఐ నాగబాబు మంగళావారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాబట్టి మీ మీద కానీ మీకు తెలిసిన వాళ్ల మీద కానీ ఏమైనా రాజీ పడదగిన కేసులు ఉన్నఎడల రాజీ ద్వారా ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడునని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నట్లైతే వాటిని కోర్ట్ వారు తక్కువ ఫైన్ కట్టించుకుని ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.దీనికోసం రెస్పాండెంట్లు మణుగూరు పోలీస్ స్టేషన్ ను సంప్రదించగలరని కోరారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయానికి వైఫై కనెక్షన్

**-చైర్మన్ వీరబాబుకి ధన్యవాదాలు తెలిపిన సిబ్బంది**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు వైఫై కనెక్షన్ కావాలని వైఫై కనెక్షన్ లేక చాలా ఇబ్బందిగా ఉందని ఆన్లైన్ క్లాసులు వింటున్నామని రీచార్జ్ చేయించమని చైర్మన్ పసుపులేటి వీరబాబు వినతిపత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన చైర్మన్ కార్యదర్శి కరుణ కుమార్ దృష్టికి తీసుకుని వచ్చి తక్షణమే రీచార్జి చేయించారు. గ్రంథాలయంలో చదువు విద్యార్థులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు కనుక వైఫై రీచార్జ్ వల్ల ఎంతో మంది విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన చైర్మన్ తక్షణమే ఆరు నెలలకు గాని రీచార్జ్ చేయించారు. వారికి గ్రంథా పాలకురాలు జి మణి మృదుల, విద్యార్థిని విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలియజేసారు.

## కొత్తగూడెం కార్పొరేషన్‌లో నడవని

# స్వచ్ఛ ఆటో.. కదలని పనులు

- **మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి**

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)**



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 58 డివిజన్లో పాత (35 వ వార్డు) లో 8నెలలుగా మరమ్మత్తుల పేరిట స్వచ్ఛ ఆటోలను కార్యాలయంలో గత 6నెలలు గా అక్కడే 'షెడ్ లో ఉంచారని తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి పేర్కొన్నారు. డివిజన్లో సరిగా చెత్త,, క్లీనింగ్ చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా కొత్తగూడం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి డివిజన్ సమస్యల పై మంగళవారం వినపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 58 డివిజన్లో అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పనులు కూడా నిలిచి పోతున్నాయన్నారు. అధికారులు పనులలో కూడా అధికార దర్పణం చూపెడుతున్నారన్నారు. గత సంవత్సర కాలం క్రితం 58 డివిజన్లో రూ 40 లక్షలు డ్రైన్ పనులకు శంకుస్థాపన జరిగి, టెండర్ ప్రక్రియలు కూడా పూర్తయిన ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు.ఇంజనీరు డిపార్ట్మెంట్ వారికీ ప్రజల పనుల మీద కంటే కాంట్రాక్టరులు పనిమీద జాసా ఎక్కువ ఉన్నదని విమర్శించారు.కిన్నెరసాని పైప్ లైన్ లీకేజీలు వల్ల రోడ్లంతా బురద మయంతో పాటు ప్రజలకు నీళ్లు కూడా సరిగా రాకపోవడం వల్లప్రజలు ఇబ్బంది పడుతున్నారని,కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు.తక్షణమే 58 డివిజన్ లోని పలు సమస్యలు పరిష్కరించాలని లేకపోతే బి. ఆర్ ఎస్ పార్టీ ద్వారా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ 58 డివిజన్ లోని పనులు వారం రోజుల్లో సమస్యల పరిష్కారం చేస్తానని ప్రజలు ఇబ్బందులు పడకుండా పరిష్కారం చేస్తానని తెలిపారని బండారి వివరించారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

- **టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్)**



హైదరాబాద్ లోని గాంధీభవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను, పోరాట పటిమను నవ సమాజానికి తెలిసేలా చాటి చెప్పాలన్నారు.

# వికె కోల్ మైన్స్ నూతన ప్రాజెక్ట్ అధికారిగా నరసింహారావు

- **మర్యాదపూర్వకంగా కలిసిన ఐ.ఎన్.టీ.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**



వికె కోల్ మైన్స్ కొత్తగూడెం ఏరియాకు కొత్తగా వచ్చిన ప్రాజెక్ట్ అధికారి నరసింహారావు ను మంగళవారం కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టీ.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్ వ్యాక్స్ప పిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి మర్యాద పూర్వకం కలిసారు. ఈ క్రమంలో రజాక్ ఐ.ఎన్.టీ.యు.సి పిట్, బ్రాంచి, సెంట్రల్ కమిటీ మెంబర్స్ లను పరిచయం చేస్తూ వీకేసీఎమ్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల గురించి ప్రాజెక్ట్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లారు. అలానే డిప్యుటేషన్ పై వివిధ ఏరియాస్ లో పనిచేస్తున్న వీకేసీఎమ్ పర్మనెంట్ కార్మికులను వీకేసీఎమ్ ప్రారంభం అయి పనులు ప్రారంభమైన సందర్భంగా వి.కె.ఓ.సి.పి నుండి గతములో వెళ్ళినవారిని మళ్ళీ తీసుకొచ్చి పూర్వ వైభవం తేవలసిందిగా కోరారు. సేఫ్టీ, ఓసీపీలో ఉన్న సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టీ.యు.సి నాయకులు విప్లవరెడ్డి, గౌస్, పోషం శ్రీనివాస్, కాసర్ల సమ్మయ్య, భరత్, వసంత్, దుర్గాసింగ్, కనకం కుమార్, రామారావు, సంధీర్ శ్రీనివాస్, లక్ష్మణ్ రాజు, శ్రీధర్, రామక్రిష్ణ, పిట్ట శ్రీనివాస్, హన్మంతు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఇల్లందులో తగ్గనున్న కోతుల బెడద

- మూడు రోజులలో 600 కోతుల పట్టివేత

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)

కోతుల బెడద విషయంలో ప్రజల విజ్ఞప్తి మేరకు స్థానిక మున్సిపాలిటీ వారు కోతులను పట్టే కార్యక్ర మాన్ని గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో సుమారు 600 కు పైగా కోతులను పట్టి బంధించారు. ఇలా బంధించిన కోతులను దూర ప్రాంతాలకు తీసుకువెళ్లి వదిలిపెడ తామని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. అయితే పట్టణంలో కుక్కల బెడద కూడా అధికంగానే ఉంది. అధికారులు స్పందించి కుక్కలను పట్టే కార్యక్ర మాన్ని కూడా ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



## నవ వధువు మృతికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- పిఒడబ్ల్యూ రాష్ట్ర నాయకులు చంద్రఅరుణ డిమాండ్

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)

ఇల్లందు మండలం లోని లచ్చగూడెం గ్రామంలో అదనపు కట్నం కోసం నవ వధువు, గర్భిణి అ యిన అంజలిని వేధించడం మూలంగా అంజలి ఆత్మ హత్యకు పాల్పడిందని మృతికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ప్రజాపంథా, మాస్ లైన్ అనుబంధ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ డిమాండ్ చేశారు. మంగళవారం పాల్వంచలో జరిగిన పార్టీ సమావే శంలో ఆమెకు మాట్లాడుతూ 6 నెలల క్రితమే వివాహం చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి అంజలిని చిత్ర హింసలకు గురి చేయడం వల్లే ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులతో పాటు భర్త సాయి కుమార్ పై హత్య కేసు నమోదు చేసి అంజలికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ సమా వేశంలో జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు సావిత్రి, కల్పన,జిల్లా సహాయ కార్య దర్శి నూపా సరోజిని పాల్గొన్నారు.

## భక్తి స్ఫూర్తితో 'జై శ్రీరామ్' ఇటుకల తయారీకి కలెక్టర్ ప్రత్యేక చర్యలు

భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్ )

భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థా నంలో జై శ్రీరామ్ అచ్చుతో ఇటుక లను తయారు చేయుటకు అవసర మైన ప్రత్యేక మోల్డ్‌లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, బెంగ ళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి దేవస్థానం కు చేర్చడం జరిగింది. సంబంధిత సివిస్ఈవి మిషన్‌ను కలెక్టర్ మంగళవారం భద్రాచలం పర్యటనలో భాగంగా ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తు లు ఈ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్ అచ్చు ఉన్న ఇటుకలను



తయారు చేసే విధంగా కార్యాచర ణను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సూచనలను కలెక్టర్, ఈవో భద్రాచలం,ఆలయ సిబ్బం దికి అందించారు.

## ఐఎస్ జి ఎఫ్ జాతీయ సమ్మేళనంలో తెలంగాణకు

# బెస్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)

సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరి రక్షణతో పాటు అనేక సాంఘిక, సామాజిక అంశాలతో ముడిపడిన ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఐ ఎస్ జీ ఎఫ్) జాతీయ సమ్మేళ నంలో ఫిలిం ఫెస్టివల్ విభాగంలో జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి బెస్ట్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు లభించింది. సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు, నీటి వినియోగం, మానవ వనరుల పరిరక్షణ, అనేక సాంఘిక అంశాలతో ముడిపడిన ఇతి వృత్తానికి ఈ అవార్డు లభించగా, జాతీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ ఫిలిం ఫెస్టివల్ అవార్డు ను ఐఎస్ జీ ఎఫ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు, జస్టిస్ గీతా మిట్టల్, జాతీయ అధ్యక్షులు (వర్కింగ్) జస్టిస్ కపిలేశ్ రువేరి చేతుల మీదుగా అందజే శారు. మూడు రోజుల పాటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని భోల్పూర్ శాంతినికేతన్ పట్టణం లోని భారత్ సేవా ఆశ్రమం లో జరిగిన ఐ ఎస్ జిఎఫ్ జాతీయ సమ్మేళనం విజయవంతంగా




ముగిసింది.తెలంగాణ రాష్ట్రానికి లభించిన ఈ ఉత్తమ ఫిలిం ఫెస్టివల్ అవార్డు ను ఐ ఎస్ జీ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ఖాసీం, భద్రా ద్రి జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ సింగరేణి అధికారి పి. రామకృష్ణా రావు, కోశాధికారి సమ్మయ్య, సాంస్కృతిక విభాగం ప్రతినిధి శనగ రామ చందర్ రావు లు గౌరవ అతిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ జిఎఫ్ జాతీయ అధ్యక్షుడు (ఎగ్జిక్యూటివ్ విభాగం) మ్యాక్ మిక్కీ, సెక్రటరీ జనరల్ సీమా రాఠి, కోశాధికారి, ఇండియా ప్రతిష్ఠాత్మక బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ (ఫైనాన్స్ ) పద్మిని పిళ్లయ్ తదితరులు పాల్గొ న్నారు. ఫెలో షిప్ బజార్, క్యాంప్ ఫైర్ ఆకట్టు కున్నాయి.బోల్ పూర్ లోని రవీంద్రనాథ్ ఠాగూ ర్ నివసించిన ఇల్లు, స్థాపించిన శాంతి నికేతన్, విశ్వ విద్యాలయం, ఎకో పార్క్, రవీంద్ర నాథ్ ఠాగూర్ మ్యూజియం ప్రాంతాల సందర్శన అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని ఉత్తేజ పరిచింది.

## పెన్షనర్ల ఆధ్వర్యంలో

# కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ఎదురుగా ఉన్న ధర్నా చౌక్ లో దాదాపు 45 మంది పైగా రిటైర్డ్ ఉద్యోగులు ఒకరోజు నిరసన శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా శిబిరంలో నిరసన దీక్ష వహించే ఎనిమిది మంది కి పూలదండ లను వేసి ఒకరోజు నిరసన శిబిరాన్ని ప్రారం భించారు.ఈ శిబిరంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం జిల్లా కమిటీ ట్రెజరర్ బందు వెంకటేశ్వరరావు. రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి ముత్యం అసోసియేషన్ ముఖ్య సలహాదారు కే వెంకటేశ్వర్లు రమణమూర్తి. మరియు రిటైర్డ్ పోలీస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు మరియు మెడికల్ అండ్ హెల్త్ నాయకులు. వెంకటేశ్వ రరావు (జీవ) తదితరులు పాల్గొన్నారు. 2024 వ సంవత్సరం నుండి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఉద్యోగులకు నేటికీ వారికి అందవలసినటువంటి కమ్యూటేషన్, గ్రాట్యూటీ, తదితర రిటైర్డ్ బెనిఫిట్స్ చాలామం దికి ఈనాటి వరకి అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని 2024 మార్చి31 తదుపరి ఉద్యోగ విరమణ చేసిన వారికి, అంతకు



ముందే ఉద్యోగ విరమణ చేసిన కొందరికి కూడా రావలసిన పెన్షనర్ బెనిఫిట్ లు ఏవి చెల్లించలేదు. ఈమధ్య ఆర్థిక శాఖ అధికారులు అన్య మార్గాల ద్వారా పైరవీ చేసుకున్న కొందరికి ఆ బెనిఫిట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిసి ఆ బెనిఫిట్ లో అందని పెన్షనర్లు తీవ్ర మనస్తాపానికి గురి అవుతున్నారు. తమకంటే తరువాత ఉద్యోగ విరమణ చేసిన వారికి బెనిఫిట్స్ వచ్చి తమకు రాకపోవటం వలన వారు చాలా ఆందోళన చెందుతున్నారు.కా వున వారికి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలనికోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నిరాహార దీక్షలు నిరసన దీక్షలు నిర్వహి స్తున్నాం అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షా శిబిరాన్ని నిర్వహించ వలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ ఈ శిబిరం నిర్వహిం చామన్నారు. ఈ శిబిరంలో అత్యధిక సంఖ్యలో రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొమ్మూరి శివ. తదితరులు పాల్గొన్నారు. మెడికల్ అండ్ హెల్త్. రిటైర్డ్ ఉపాధ్యాయులు.తదితరులు పాల్గొని తమ నిరసనని తెలియజేశారు. కావున తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని, ఐదు డీఏలను తక్షణమే చెల్లించాలని పిఆర్సి ప్రకటించాలని, ఈ హెచ్ ఎస్ కార్డులతో నగ దు రహిత వైద్యం అందించే విషయంలో కూడా పురోగతి లేదు కావున వెంటనే వి హె చ్ఎస్ స్కీమ్ అమలు చేయుటకు చర్యలు తీసు కోవాలని పెద్ద ఎత్తున నినదిస్తూ ప్లకార్డులను చేబుని. ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఈ కార్యక్ర మంలో యశోద, కనకదుర్గ పాల్గొన్నారు.

# మునగ సాగుతో ఎక్కువ లాభాలు

- ఎంపీడీవో సంకీర్త్



**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

మునగ సాగుపై రైతులు దృష్టి సారించాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని పినపాక ఎంపీడీవో సంకీర్త్ సూచించారు.మంగళవారం పినపాక మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మునగ సాగుకు ఉపాధి హామీ పథకంలో వంద శాతం సబ్సిడీతో ఎకరానికి రూ. 1.20 లక్షలు లభిస్తాయని, మార్కెట్‌లో డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం రాయితీలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సంప్రదాయ పంటలకు బదులు లాభదాయకమైన మునగ సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సైతం మునగ సాగుపై ప్రత్యేక దృష్టి సారించారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.పూర్తి వివరాలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో రైతులు సంప్రదించాలని కోరారు. లాభదాయకమైన మునగ వంటి ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలని కోరారు.

# సింగరేణి మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**

కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్నిసంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0లో భాగంగా మంగళవారం సింగరేణి ఇల్లందు ఏరియా పరిధిలోని వైసిఓఏ క్లబ్ ఓల్డ్ కాలనీ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. సింగరేణి, బొగ్గుగనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి, సిపిఆర్ఎంఎస్ కార్డులుగల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవిలు పాల్గొని మాట్లాడుతూ వీడియో ద్వారా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని ప్రదర్శించగా, సింగరేణి, సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు పాల్గొని మాజీ ఉద్యోగులకు మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశామన్నారు. ఇల్లందు ఏరియాలో జరిగిన ఈకార్యక్రమంలో దాదాపు రెండువందల మందికిపైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమలైఫ్ సర్టిఫికేట్లను విజయవంతంగా సమర్పించారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజియం ఐఇడి గిరిధర్రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, అధికారుల సంఘం అధ్యక్షులు శివప్రసాద్, గుర్తింపు సంఘం నుండి రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, దిలీప్ కుమార్, మహేశ్వర్రావు, బి.నాగేశ్వర్రావు, జి.సుధాకర్, అన్నీగనుల సంక్షేమ అధికారులు, క్లర్కులు, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో సత్తా చాటిన కస్తూరిబా విద్యార్థులు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల జరిగిన 69 వ రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలలో మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల నుండి ముగ్గులు విద్యార్థినులు అత్యంత ప్రతిభను కనబర్చి జిల్లాలో మొదట స్థానం సాధించారు. అదే విధంగా జమున అనే విద్యార్థి జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అది విధంగా రాష్ట్ర స్థాయి క్రీడలకు కోకో విభాగంలో భవాని, ఫుట్ బాల్ విభాగంలో లో నవ్యశ్రీ, వైష్ణవి, అనూష, సుదీర్ఘ, హై జంప్ విభాగంలో కరుణ, కోకో అండర్ -14 లో శ్వేత, కరుణ జిల్లా స్థాయికి ఎంపిక కావటానికి ఎంతగానో ప్రోత్సహించిన పిఈటి నరసమ్మకు, విద్యార్థులకు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## దమ్మపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# ఉచిత కంటి వైద్య శిబిరం



-100మందికి కంటి పరీక్షలు

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – దమ్మపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో భాగంగా వందమందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 22 మందికి ఆపరేషన్ లు అవసరమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ దారా యుగంధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, మండల బాధ్యులు రాచూరి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.



# సోనీ దిశ దినకర్మలో పాల్గొన్న మడత రమ

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్ మాజీ కౌన్సిలర్ బానోతు రవి నాయక్ మాతృమూర్తి స్టేషన్ బస్తిలో ఇటీవల మృతి చెందగా ఆమె దిన దిశ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమ రవి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి..

*గుంపెన సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు...*

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు కోరారు.మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని. కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవలాన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు నల్లమోతు వెంకటనారాయణ, అశ్వరావుపేట డివిజన్ ఏడిఏ రవికుమార్, ఏవో అనూష, ఏఈఓ ప్రశాంత్, సరిత దేవి, సొసైటీ డైరెక్టర్లు పోట్రు వెంకటేశ్వరరావు, గాలం కాట్రాజు, సొసైటీ సీఈవో కే శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు, రైతులు, సొసైటీ సిబ్బంది ఉన్నారు.





# మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా గర్ల్స్ కాలేజీలో అవగాహన కార్యక్రమం

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)-**

తెలంగాణ మైనారిటీల సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట మైనారిటీ గర్ల్స్ జూనియర్ కాలేజీలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు ఎస్ఐ అఖిల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎస్ఐ అఖిలవిద్యార్థినులతో మాట్లాడుతూ, విద్యతోనే సమాజానికి మార్గదర్శకులు కావచ్చని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య ద్వారా స్వావలంబన సాధించాలంటూ ప్రోత్సహించారు. ప్రభుత్వం అందిస్తున్న మైనారిటీ సంక్షేమ పథకాలు, విద్యా వనరులు, మహిళా భద్రతకు సంబంధించిన అంశాలపై సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఈనెల 24న మాదిగల ఆత్మీయ జ్ఞాన వనభోజనాలు

- మాదిగ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయండి
- విలేకరుల సమావేశంలో కూసపాటి శ్రీనివాస్, చదలవాడ సూరి

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 24 వ తేదీన జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఎదురుగా, ఉన్న మామిడితోటలో మాదిగల ఆత్మీయ జ్ఞాన వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కూసపాటి శ్రీనివాస్, చదలవాడ సూరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనభోజనాల కరపత్రాన్ని విడుదల చేసి అనంతరం వారు మాట్లాడారు. మాదిగల ఐక్యతను కాపాడుకోవడానికి అందరం ఒక తాటి మీదికి రావడానికి ఈ వనభోజనాలు దోహదపడతాయన్నారు. ఈ వనభోజనాలు కళ్యాణ పరిచయ వేదికగా అవుతుందన్నారు. మాదిగ అభివృద్ధి కొరకు ముందుకు సాగేందుకు, కుటుంబ సమేతంగా పాల్గొని వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల నిర్మల, వేల్పుల భాస్కర్, దంసలాపుడి భాస్కర్, వానపాకుల రాంబాబు, జోగారావు, గుండా రమేష్, కనకం సూరిబాబు, దప్పు రాము, మహేష్, సాంబశివరావు, శంకర్, మురళి, పృధ్విరాజ్ పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి
- టియూసిఐ జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**

కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ టియూసిఐ జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి,ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టి యు సి ఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం, స్థానిక టియూసిఐ ఆఫీసులో ఆర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. షేక్ యాకుబ్ షావలి జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న కొత్తగూడెంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రజలకు గ్యారెంటీలు కార్మికులకు ఆశలు పెట్టి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు.ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు, మున్సిపల్ గ్రామపంచాయతీ, గవర్నమెంట్ హాస్పిటల్, హెల్త్ డిపార్ట్మెంట్లోని ఆశా అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం మిడ్ డే మీల్స్, సింగరేణిలో లాభాలు తెస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకి, గత 8 సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా గత ప్రభుత్వానికి తీసిపోకుండా రేవంత్ రెడ్డి జూట మాటల వల్ల నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచలేదని దీని మూలాన కార్మికుల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రానికి కొంగుబంగారమైన సింగరేణి ఈరోజు పెళ్ళాం మీద నుండి పొయ్యిలోకి జారినట్టుగా ఉందని వారన్నారు. సింగరేణి సొమ్మంతా ఎమ్మెల్యేలు రాష్ట్రమంతటా తీసుకుపోయి జాబ్ మేళాలలతో పాటు, డివైడర్లు స్ట్రీట్ లైట్లు పెట్టుకొని ఇలా సింగరేణి లేకుండా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గుటకు పుట్టినిల్లు అయిన ఇల్లందుని ఈరోజు బొందలగడ్డగా మార్చి ఇలా కార్మికుల్ని ఇతర ఏరియాలకు బదులు చేస్తున్నారని వారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు గత 20 సంవత్సరాలుగా సింగరేణి మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులకి ఈరోజు ఉపాధి లేకుండా కొన్ని డిపార్ట్మెంట్లు రద్దు చేశారని మిగతా డిపార్ట్మెంట్ కార్మికులకి కంటిమీద కులుకు లేకుండా చేస్తున్నారని ఈ విషయాన్ని ఎండగట్టాల్సినటువంటి యూనియన్లు నిమ్మకు నీరెత్తినట్లుగా అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇల్లందు లాంటి చోట్ల బొగ్గు ఆధారిత పరిశ్రమలు తీసుకురావాలని వెంటనే పూసపల్లి తొందరగా నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ జిల్లా ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ గోపాలరావు సహకార్య దర్శులు సుప భాస్కర్, పి సతీష్, కోశాధికారి పాయం వెంకన్న, జిల్లా కమిటీ నాయకులు, ఆర్ బోస్ పల్లెల వెంకటేశ్వర్లు, బి మల్సూర్, వేల్పుల రమేష్, వేముల గురునాథం, పాల్గొన్నారు.



# విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి

**-భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్..**

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో ప్రతిభ ఉన్న వారిని గుర్తించి జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొనేలా సంబంధిత పిడి, పీఈటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో వ్యాయామ ఉపాధ్యాయులతో జోనల్ స్థాయి క్రీడల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ జోనల్ స్థాయి క్రీడలు ఈనెల 18,19 తేదీలలో క్రీడా పాఠశాల కిన్నెరసానిలో విజయవంతంగా నిర్వహించాలని, ఈ క్రీడలను ఏడు జోన్స్ లీగ్ పద్ధతిలో ఆడించి ప్రతిభ కలిగిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయాలని, గెలుపొందిన టీములకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయాలన్నారు. వ్యాయామ, ఉపాధ్యాయులు కృషితో ఆశ్రమం పాఠశాలలో టెన్త్ రిజల్ట్ తో పాటు క్రీడల్లో కూడా చాలామంది



విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఈ సంవత్సరం కూడా టెన్త్ రిజల్ట్ తో పాటు రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించాలని,ఇంకా ఏవైనా కొత్త క్రీడలు మీ పాఠశాలలో ఎన్నుకున్నట్లయితే ఆ పాఠశాలకి క్రీడాపరికరాలు అందిస్తానని, పిల్లలకు మాత్రం క్రమం తప్పకుండా ఉదయం సాయంత్రం తప్పనిసరిగా వారికి నచ్చిన క్రీడలలో తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డి.అశోక్, క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఏటీడీవో చంద్ర మోహన్, ఏసిఎంఓ రమేష్, ఏ ఎస్ ఓ వెంకటనారాయణ, సోయం నాగేశ్వరరావు, బండ రాంబాబు, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎన్ బాలసుబ్రమణ్యం, బుగ్గ వెంకటేశ్వర్లు, నగేష్, నరసయ్య వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు బాధ్యతతో పనిచేయాలి : ఐటిడిపిఓ రాహుల్



**భద్రాచలం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

ఏజెన్సీ గ్రామాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని భద్రాచల ఐటీడీ ప్రాజెక్ట్ అధికారి బి రాహులు ఆదేశించారు. సేవా స్ఫూర్తితో వైద్యాధికారులు పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన సూచించారు. మంగళవారం భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించి ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ వార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సి ఆర్ ఎం కామన్ రివ్యూ మిషన్ బృందం సభ్యులు భద్రాచలం ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారని, మారుమూల ప్రాంతాలలో కూడా స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయన్నారు. ఆస్పత్రులలో పని చేసే అన్ని స్థాయి సిబ్బంది శ్రద్ధ అంకితభావంతో సేవలు ఇదే స్ఫూర్తితో అందించాలని ఆయన సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు ఏరియా ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యులు డయాలసిస్



సెంటర్లు, రేడియాలజిస్టులు, ఐసీయూ నిర్వహణ ఆపరేషన్ థియేటర్ సేవలు ప్రజల కోసం పనిచేయాలని ఆదేశించారు.ఏరియా ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణ సరిగా లేకపోవడం, ఆస్పత్రులలోని వార్డులలో స్లాబ్ పెచ్చులు ఉ డడం గమనించి సంబంధిత వైద్య సిబ్బందిపై మండిపడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించి ఇటువంటి జరగకుండా చూసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసి హెచ్ ఎస్ రవిబాబు, ఆస్పత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆర్ఎం ఓ రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.